నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 28, నవంబర్ 2023 పేజీలు: 04

# అడవి మనదే.. అచ్చంపేట మనదే..

- నేను గెలిస్తే మీరే గెలిచినట్టు..
- అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ

ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- దాస శ్రీధర్ (నేటి ప్రకాష్ న్యూస్) నవంబర్ 27

**అమ్రాబాద్ మండలం** మన్ననూర్ గ్రామంలో ఎన్నికల ప్రచార రోడ్ షోలో పాల్గొన్న కర్ణాటక ప్రదేశ్ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ సుధాకర్మాజి మంద జగన్నాథం, అచ్చంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.చిక్కుడు వంశీకృష్ణ డా.వంశీకృష్ణ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ మీరు వేసే ఒక్కా ఓటు తో ముఖ్యమంత్రి, మినిస్టర్ మనా ప్రాంతా బిడ్డా.నన్ను నమ్మండి ఒక్కా అవకాశం ఇవ్వండి,అభివృద్ధి చేసి చూపిస్తా..బినేను మాయ మాటలు చెప్పి భయభ్రాంతులకు గురి చేసే వలస వాది బాలరాజు లాగా ఇబ్బందులు పెట్టే వ్యక్తిని కాదు, నేను మీలో ఒక్కడిని అచ్చంపేట వాసిని.కాంగ్రెస్ పార్టీ భరోసా.. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందో మిగతా 2లో..



# మంత్రి ఎర్రబెల్లిని ఓడించండి..

- విద్యార్థి, నిరుద్యోగులను మోసంచేసిన బీఆర్ఎస్‌ను, ఎర్రబెల్లిని బొంద పెట్టడం ఖాయం..
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌ని పర్వతగిరికి పంపడం తథ్యం
- ఎర్రబెల్లికి ఈసారి అంబులెన్స్ సెంటిమెంట్ పనిచేయదు: తొర్రూరు విద్యార్థి నిరుద్యోగ జేఏసీ

2





## బాలరాజన్న గెలుపునకు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం

### బీఆర్ఎస్ నాయకులు నారమళ్ల వెంకటస్వామి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ నవంబర్ 27:

**అచ్చంపేట** నియోజకవర్గంలోని ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజన్న గెలుపు కోసం గ్రామ గ్రామంలో పర్యటిస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నారు. సోమవారం అమ్రాబాద్ మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నార మల్ల వెంకటస్వామి మిగతా 2లో..











# అడవి మనదే అచ్చంపేట మనదే..



(మొదటిపేజీ తరువాయి..)

ఇచ్చినా హామీలు తప్పకుండా నెరవేర్చుతుంది అని అన్నారు.

పేదల ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 5లక్షలు..!, రూ.2లక్షల రుణమాఫీ..!, గ్యాస్ సీలిండర్ 500/- రూపాయలకే ఇస్తాం..!, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం..!లివృద్ధాప్య పింఛన్ 4000 కుటుంబంలో ఇద్దరికీ. ఉమ్మడి అమ్రాబాద్ మందనాకి చంద్రసాగర్ లిఫ్ట్ ద్వారా సాగునీరు, నల్లమలను టూరిజం స్పాటు డెవెలప్మెంట్ హబ్ ఏర్పాటు చేయుట వంటి వివిధ పథకాలను కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే అమలు చేసి తీరుతుందని డాక్టర్ వంశీకృష్ణ ప్రజలకు వివరించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి స్థానిక నాయకుడి అభివృద్ధి చేసి చూపిస్తాం. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలరాజన్న గెలుపునకు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం

(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో పదరా మండల మాల మహానాడు అధ్యక్షుడు చెనరాయుడుతో పాటు మరికొంత మందిని ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు సమక్షంలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. మండల పరిధిలోని బికే లక్ష్మాపురం, మాధవనపల్లి, బి కే తిరుమలాపురం, వంగురోని పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పర్యటించి బాలరాజు అన్న గెలుపు కోసం ఓటరు మహాశయుల దగ్గరికి వెళ్లి మీ యొక్క అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటేసి అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థి బాలరాజును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు బిసమల్ల ఆనంద్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మద్దిమడుగు దేవస్థాన కమిటీ డైరెక్టర్ పంబలి మల్లేష్, రాయగంటి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు నిరంజన్, మంతటి వెంకటరమణ, గోవర్ధన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.







# మంత్రి ఎర్రబెల్లిని ఓడించండి..

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27:

గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యార్థి నిరుద్యోగులు తీవ్రంగా అన్యాయానికి గురయ్యారని కాబట్టి బిఆర్ఎస్ పార్టీని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని ఓడించాలని తొర్రూర్ విద్యార్థి నిరుద్యోగుల జేఏసీ తరఫున ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ నాయకులు మాట్లాడుతూ... ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు. మహేందర్, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సురేష బాబు కేసిఆర్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి, కేజీ టు పీజీ ఉచిత విద్య, పెండింగ్లో దాదాపు 5వేల కోట్ల స్కాలర్షిప్ప రియంబర్స్మెంట్, గురుకులాలకు సొంతభవనాలు లేక, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయక, రాష్ట్రంలో విచ్చలవిడిగా ప్రైవేటు యూనివర్సిటీలను అనుమతినిస్తూ, కార్పొరేట్ మాఫియాను ప్రభుత్వం దగ్గరుండి పెంచడం ఇలాంటి అనేక హామీ లిస్తు నిరుద్యోగులను విద్యార్థులను మోసం చేశారని విమర్శించారు. ఇలాంటి ఈ కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టే విధంగా విద్యార్థులు నిరుద్యోగులు పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లను లీక్ చేస్తూ పేపర్లను అమ్ముకుంటూ అనేకమంది నిరుద్యోగుల జీవితాలతో చలగాట మాడిన కేసీఆర్ ప్రభుత్వన్ని బొంద పెట్టాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి మండల హెడ్ క్వార్టర్స్ లో దాదాపు 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల కానీ, డిగ్రీ కళాశాల తీసుకరాకపోవడం అత్యంత సిగ్గుచేటన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో గురుకులాలు లేక సంక్షేమ వసతి గృహాలు లేక విద్యార్థులు అందరూ అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనంతటికి అంతటికి కారణం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావే అని వారికి విద్యారంగం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటిఐ డిప్లమా కళాశాలలు లేవు గాని బీటెక్ కాలేజీ తీసుకొస్తానని ప్రగల్ బాలు పలుకుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని ప్రజలు విద్యార్థులు నిరుద్యోగులు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.నియోజకవర్గ నిరుద్యోగులకు ఎలాంటి టీ హబులు గాని పరిశ్రములు గాని ఉపాధి అవకాశాలు కల్పించకుండా 15 ఏళ్ల నుండి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రిగా విఫలమయ్యారని అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఇప్పటివరకు ఇండోర్ స్టేడియం గాని మినీ స్టేడియంలో గాని ఏర్పాటు చేయకుండా చేసినట్టుగా ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి ప్రజలకు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎండి అమీర్, ఏబీవీపీ. గంగాధరి సిద్ధు, ఎన్ ఎస్ యు ఐ. బాణాల మధు, నిరుద్యోగ జేఏసీ నాయకులు శివరాత్రి వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.





# కోడోనిపల్లిలో కదంతొక్కిన బీఆర్ఎస్

- కోలాటాలు వేస్తూ ఘన స్వాగతం పలికిన మహిళలు
- ప్రచారాన్ని నిర్వహించిన అచ్చంపేట అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు

ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- దాస శ్రీధర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 27

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పదర, అమ్రాబాద్, మండల పరిధిలోని కోడోనిపల్లి,గ్రామంలో గ్రామ వాస్తవ్యుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్ర నరసింహ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన అచ్చంపేట అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు అనంతరం వారు మాట్లాడుతూ నరసింహ గారు పార్టీ మారుతున్నారని వారిపై తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. కాంగ్రెస్ అంటేనే ఒక విలువలు లేని పార్టీ అని, తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అమ్రాబాద్ మండల కేంద్రంలో మరియు మన్ననూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో భాగంగా మీ అందరి ఆశీర్వాదంతో మరోసారి కారు గుర్తుపై ఓటు వేసి అచ్చంపేట ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






# చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి




ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి

బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ చింతా ప్రభాకర్ విజయం కోసం మచ్చ ప్రభాకర్ రావు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం గత సంవత్సరాలుగా రాజకీయ శూన్యత ఏర్పడి చట్టసభల్లో ప్రాతినిధ్యం లేనటువంటి యావత్ పద్మశాలి సమాజం కూడా మనకంటూ ప్రాతినిధ్యం లేనటువంటి గందరగోళ పరిస్థితుల్లో మన చైతన్యం కోసం గత రెండు సంవత్సరాలుగా జరుపుకున్నటువంటి ప్రయత్నాలో భాగంగా కోరుట్లలో 45 వేల మందితోని యుద్ధభేరి పేరిట చాలా పెద్ద బహిరంగ సభ జరుపుకొని అలాగే సరూర్నగర్లో దాదాపు 50 వేలు మందితో పద్మశాలి శంఖారావు పేరిట పద్మశాలి చైతన్యాన్ని మనకున్నటువంటి 25 30 లక్షల జనాభా ఉన్నటువంటి మనము చట్ట సభలో ఒక్క ప్రాధనిత్యం కూడా లేనటువంటి దానిమీద అన్ని రాజకీయ పార్టీలను కూడా మన తమాషా పద్ధతిలో కనీసం ఆరు అసెంబ్లీ సీట్లు అడగడం జరిగినది కానీ మనకు బి ఆర్ఎస్ పార్టీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి నియోజకవర్గం నుండి చింతా ప్రభాకర్ గారి టికెట్ ఇవ్వడం జరిగింది. సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రతి ఒక్క గ్రామము ప్రతి వాడవాడా తిరుగుతూ ప్రజలతో మమేకమై గతంలో మనము అతి తక్కువ మెజార్టీతో గెలుపొందలేకపోయాము అలాంటి పరిస్థితులను పురాణావృతం కాకుండా చూసుకునే బాధ్యత మనందరి పైన ఉన్నది దయచేసి ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరము బాధ్యతగా తీసుకొని ఎవరైనా అసంతృప్తి వారు ఉన్నాగాని వారు వద్దకు వెళ్లి వారిని పలకరించి వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని చింతప్రభాకర్ గారి గెలుపు కోసం ప్రతి యొక్క సంఘ ప్రతినిధులను కలుసుకొని గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మన కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విభేదాలు ఉన్న అవన్నీటిని పక్కనపెట్టి చింతప్రబకర్ గెలుపు కోసం మన అందరము కలిసికట్టుగా ఉండి కష్టపడి పని చేస్తూ ప్రతి ఒక్క ఓటరు కలుపుకొని పోవాలని మన మచ్చ ప్రభాకర్ రావు పద్మశాలి రాష్ట్ర అధ్యక్షుడు అయినటువంటి వారి యొక్క టీం కూడా అందరు కలిసి సంగారెడ్డి నియోజకవర్గంలో విన్నవించడం జరిగినది ఈ యొక్క సమావేశంలో మాకం మల్లేశం సంగారెడ్డి జిల్లా (అధ్యక్షులు) రాపోలు జ్ఞానేశ్వర్ (ఉపాధ్యక్షులు) బలబద్ర విద్యాసాగర్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ) ఉడుత ఆనంద్ కుమార్ జిల్లా (ఉపాధ్యక్షులు) భోగ విజయలక్ష్మి సంగారెడ్డి జిల్లా మహిళా (అధ్యక్షురాలు) శైలజ నాయకులు సరిత పాస్కకంటి మల్లేశం మాజీ (అధ్యక్షులు) సదాశివపేట మునిపల్లి విశ్వనాథం సదాశిపేట పట్టణ (అధ్యక్షులు) నక్క భాస్కర్ (కార్యదర్శి )చిలువెరి వెంకటేశం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధనస్వామ్యాన్ని బద్దలుకొట్టి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

- నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే
- జైభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గోల

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 27: ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల అన్నారు. సోమవారం తొర్రూరు కేంద్రంలో గాంధీ విగ్రహం దగ్గర ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల,జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి మధు మాదిగలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నా మంటే- భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు. జైభారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర కార్య దర్శి మధు మాదిగ మాట్లాడారు. అనంతరం పట్టణంలో పలు చోట్ల ఫాంప్లెట్స్ ను పంచడం, పోస్టర్లను అతికించారు.

